# అపర చాణక్యుడు రాజేశ్వర్‌రావు

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు



విగ్రహావిష్కరణ అనంతరం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎమ్మెల్సీ వాణీదేవి, మాజీ ఎంపీ కెప్టెన్ తదితరులు



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

హుజూరాబాద్/ హుజూరాబాద్ టౌన్/ హుజూరాబాద్ రూరల్, జూలై 24: దేశరాజకీయాల్లో వొడితల రాజేశ్వర్‌రావు అపర చాణక్యుడిగా పేరుగాంచారని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. హుజూరాబాద్ పట్టణం సైదాపూర్‌కు వెళ్లేదారి సింగాపూర్‌లో (వొడితెల స్వగ్రామం) రాజేశ్వర్‌రావు విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, ఆయన మనమడు వొడితెల ప్రణవ్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, ఎమ్మెల్సీలు వాణీదేవి, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వొడితల సతీశ్‌బాబు, రసమయి బాలకిషన్‌తో కలిసి రాజేశ్వర్‌రావు విగ్రహాన్ని మంత్రి హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర సాధన ఉద్యమంలో రాజేశ్వర్‌రావు.. కేసీఆర్‌కు అండగా నిలిచారని చెప్పారు. కేసీఆర్‌తోనే తెలంగాణ సిద్ధిస్తుందని ఆయన ఆనాడే చెప్పారని గుర్తుచేశారు. ఆయనది ఓ అసాధారణ, అసమాన వ్యక్తిత్వమని, ఆ చూపులోనే హృదయాన్ని హత్తుకునే ప్రేమ ఉంటుందని కొనియాడారు. సింగాపురం సర్పంచ్‌గా, సమితి ప్రెసిడెంట్‌గా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా దేశ రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగిన గొప్ప నేత రాజేశ్వరరావు అన్నారు. వొడితల వంశంలోనే సేవాగుణం ఉందని రాజేశ్వరరావు బాటలో ఆయన తమ్ముడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, వారి కొడుకులు, కోడళ్లు, మనవళ్లు, మనమరాలు నడవడం అభినందనీయమన్నారు. ఆయన నిరాడంబరత, మానవత్వం ఇలా ఎన్నో సుగుణాలు మూర్తీభవించిన ఓ మహాశిఖరమన్నారు. ఉద్యమసమయంలో మమ్మల్ని అప్యాయంగా పిలిచి అన్నంపెట్టిన విశాల హృదయులన్నారు. ఎదుటివారిని గౌరవించే గొప్ప సంస్కారం ఉన్నవ్యక్తిని, మాలాలంటి వారికి నేనున్నానంటూ ధైర్యానిచ్చారని ప్రశంసించారు. రాజేశ్వరరావు కాంగ్రెస్‌లో ఉండి కూడా తెలంగాణ ఆవశ్యకతను వారి పార్టీ వారికి వివరించారని గుర్తు చేశారు. సేవాదృక్పథంతో విద్యాసంస్థలను నిర్వహించారన్నారు. పత్రికల్లో ఆయన రాసిన వ్యాసాలు ఎంతో మందిని ఉత్తేజితులను చేశాయని చెప్పారు. నాడు నక్సలైట్లకు కూడా ఇష్టమైన వ్యక్తి రాజేశ్వరరావు అన్నారు. వొడితెల కుటుంబం చూపెట్టే మానవత్వం, ప్రేమ, అనురాగాలు తనలో కూడా ఎంతో మార్పు తెచ్చాయని చెప్పారు. వారి ముగ్గురు అన్నదమ్ముల మధ్య ఎంతో ఆప్యాయత, ప్రేమ చివరి శ్వాస విడిచే దాకా ఉందన్నారు. వారు గుర్తుగా వాళ్ల వాహనాలకు 3 నంబరు ఉంటుందన్నారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అని ఆచరణలో చూపిన వ్యక్తిత్వం రాజేశ్వరరావుదని కీర్తించారు. కేంద్ర మంత్రులు, సీఎంలు కూడా ఆయన అపాయింట్మెంట్ కోసం ఎదురుచూసే రోజులు ఉన్న కాలంలోనూ సొంత గ్రామం సింగాపుర్‌ను మర్చిపోలేదన్నారు. కేసీఆర్‌కు రాజేశ్వరరావుకు మధ్య ఉండే సాన్నిహిత్యం మాటల్లో చెప్పలేనిదన్నారు. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమంలో మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మున్సిపల్ చైర్, వైస్ చైర్‌పర్సన్లు గందె రాధిక, కొలిపాక, ఎంపీపీ రాణి, జడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజేశ్వర్‌రావు విగ్రహావిష్కరణ అనంతరం సభకు హాజరైన అభిమానులు

### గొప్ప మానవతావాది..

రాజేశ్వర్‌రావు మానవతకు మానవత్వానికి మా రుపేరు. నేను రాంటెక్‌లో ఇంజినీరింగ్



చదువుతున్నప్పుడు చైర్మన్, మా గురువుగా, మహనీయుడిగా మా గుండెల్లో చోటు దక్కించుకున్నారు. విద్యాప్రదాతగా, ఎదుటి వ్యక్తి బాధపడితే తక్షణమే స్పందించే విశాలహృదయం కలిగిన గొప్ప నేత రాజేశ్వరావు. నాలాంటి ఎంతో మంది వెనుక బడిన కులాల సంక్షేమానికి కృషి చేసిన గొప్ప నాయకుడు. రాజకీయాల్లో ఆజాత శత్రువు.

**- గంగుల కమలాకర్, రాష్ట్ర మంత్రి**

### విగ్రహం ఆయన గుణానికి తీపి గుర్తు

మా అన్నయ్య చూపిన బాటలోనే మా కుంటుం బం నడుస్తుంది. విగ్రహం ఆయన గుణానికి తీపి గుర్తు. ఐదు దశా



బ్దాల కా లంలో ఏ ఒక్క రోజు మా కుటుంబంలో మన స్పర్థలు, విభేదాలు రాలేదు. అన్న య్య విగ్రహం మాకు, ఈ ప్రాంత ప్రజలకు స్ఫూర్తిదాయకం. క్రమశిక్షణకు మారు పేరు రాజేశ్వరావు. ప్రత్యేక తెలంగాణ మలి దశ ఉద్యమంలో సీఎం కేసీఅర్‌కు వెన్నంటి ఉండి ముందుకు నడపిన గొప్ప నాయకుడు. అజాత శత్రువు.

**- కెప్టెన్ లక్ష్మీకాంతారావు, మాజీ ఎంపీ**

### ప్రజల కోసం పరితపించిన నేత

రాజేశ్వరరావు తన చివరి ఊపిరి వరకు ప్రజల కొరకే ఆలోచించిన గొప్ప వ్యక్తి.



ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నా. యన సేవలను ఎప్పటికీ మర్చిపోలేనివి. ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి. ఆయన మా అందరికీ స్ఫూర్తిదాయకం. వొడితల రాజేశ్వర్‌రావు చూపిన మార్గంలో ప్రజాసేవలో ముందుకెళ్తాం.

**- వొడితల సతీశ్‌కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే**

### క్రమశిక్షణకు మారుపేరు

క్రమశిక్షణకు మారు పే రుగా మా తాత



వొడితల రాజేశ్వరావు. ఆయన నాకు అదర్శం. ఎవరైన సహాయం కోసం వస్తే ఉ న్నవారా..? లేనివా రా..? అని చూడకుండా తనకు చేతనైనా సహా యం చేసే గొప్ప వ్యక్తి. ఊరు పేరే ఇంటి పేరుగా మార్చుకొని తెలంగాణ ప్రాంతాన్ని అంతర్జాతీయంగా గుర్తింపు తీసుకువచ్చిన రాజేశ్వరావు విగ్రహం ఏర్పాటు చేయడం గొప్ప పుణ్యంగా భావిస్తున్న.

**- వొడితల ప్రణవ్‌బాబు, రాజేశ్వరావు మనవడు, విగ్రహానిర్మాణ కర్త**

### ఊరిపేరునే ఇంటిపేరు మార్చుకున్న గొప్పవ్యక్తి

పుట్టిన ఊరిపేరునే ఇంటి పేరుగా సార్థకం చేసుకున్న గొప్ప వ్యక్తి సింగాపురం (వొడితెల)రాజేశ్వ



రావు. కులమతబేధాలు లేకుండా అందరిని సమానంగా చూసిన గొప్ప మనసున్న మహానేత. ప్రజాసేవ చేయడంలో ముందు నిలిచిన వొడితల కుటంబమైతే, రెండో వరుసలో కేసీఆర్ కుటుంబానిదే. రాష్ట్ర ఏర్పాటులో తెరవెనుక ఉండి కేసీఆర్‌లాంటి మహానేతకు సహకరించారు. ఆయన మర్యాదకు మారు పేరు. రాజకీయలకు నెలవు. ఆయన భౌతికంగా లేకున్నా అయన ఆలోచన విధానాలు నేటికి వారి సభ్యులు ముందుకు సాగిస్తున్నారు.

**- బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు**

### రాజేశ్వరావు సేవలు మరువలేనివి

రాజేశ్వరావు తన పుట్టిన గడ్డ హుజూరాబాద్ కు అందించిన సేవలు ఎన్నటికి మరువలేనివి. ఇక్క



డి ప్రజల కోసం విద్యావేత్తగా మారి విద్యాలయాను నెలకొల్పాడు. ప్రజల అవసరాలు తీర్చేందుకు సాగు, తాగు నీరు ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి. ఎంతో మందికి విద్యాదానం చేసి పార్టీలకు అతీతంగా ప్రజలను ఆదరించాడు.

**- పాడి కౌశిక్‌రెడ్డి, మండలి విప్**

### జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి

మాజీ ఎంపీ రాజేశ్వరావు బావ జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయి. ప్రజల సంక్షేమం కోసం పాటు



పడిన గొప్ప వ్యక్తి ఆయన. రాజకీయంలో తనకు శత్రువైన దగ్గరకు వస్తే అభయమిచ్చి అక్కున చేర్చుకున్న గొప్ప మానవతవాది. కవిగా, రచయితగా రాజకీయవెత్తగా, గొప్ప మానవత వాదిగా నాడు అదరికన్న ముందు వరుసలో నిలిచిన మహానేత. ఆయనను స్మరించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్న.

**- ప్రభాకర్‌రావు, ట్రాన్స్‌కో సీఎండీ**

### ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు

వొడితల రాజేశ్వరావు ప్రజల హృదయాల్లో నిలిచారు. పది మంది కోసం బతకాలనే ఆకాంక్షతో



ముందుకు నడిచి, తన కుటుంబాన్ని నడిపించిన మహానీయుడు. వొడితలకుటుంబం తెలంగాణ ప్రజలకు అంకితమైన కుటుంబం. ప్రతి వ్యక్తిని తన సొంత వ్యక్తిగా భావించి సాదక బా ధకాలు తెలుసుకొని, అడగకుండనే బాదలు తీర్చిన మహానీయుడు రాజేశ్వరావు. కవులు, కళాకారులను అదరించడంలో ముందునిలిచిన మహానాయకుడు.

**- రసమయి బాలకిషన్, ఎమ్మెల్యే**

## ట్రాన్స్‌జెండర్లకు సముచిత గౌరవం

జగిత్యాల కలెక్టరేట్, జూలై 24: సమాజంలో ట్రాన్స్ జెండర్ల సముచిత గౌరవం కల్పించేందుకు గుర్తింపు కార్డులు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో 20 మంది ట్రాన్స్ జెండర్లకు ఐడీ కార్డులను అదనపు కలెక్టర్లతో కలిసి, కలెక్టర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లకు ఓటు హక్కు కల్పించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించిందన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారం, అధికారుల పర్యవేక్షణలో ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్ల పేర్లను నమోదు చేయడం, ఫ్లాగింగ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకర్, ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

## బీఆర్‌ఎస్‌లో చేరికల జోరు

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



నేతలకు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి, జూలై24: బీఆర్‌ఎస్‌లోకి చేరిక జోరు కొనసాగుతుంది. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కా ల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన బీఆర్‌ఎస్ చేరగా, ఎమ్మెల్యే వారికి గులాబీ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భరంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స బ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ వినూత్న ఆలోచనలు చేసి విజయవంతంగా అమలు చేస్తున్నారని చెప్పా రు. తె లంగాణ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు, దేశంలోని ఏ రాష్ట్రంలోని లేవన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో బీఆర్‌ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాడానికి ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలని పిలుపునిచ్చారు. గౌడ సంఘం అధ్యక్షుడు వీరగోని సదయ్య, ఉపాధ్యక్షుడు గోపగోని శ్రీనివాస్,మల్యాల శ్రీనివాస్, గోపగోని సదయ్య,చిన్నరాములు ,గోపగోని శ్రీనివాస్, రంగు శంకరయ్య, అడ్డగుంట శంకరయ్య, గాజుల రాజేశం, వీరగోని లింగయ్య, మల్యాల కనకయ్య, గోపగోని రాజయ్య, అడ్డగుంట రవీందర్, మల్యాల రవీందర్, బొంగోని మల్లయ్య, రాజయ్య, పెద్ద రాములు, చిన్న మల్లయ్య, నందయ్య, సదయ్య, లక్ష్మీరాజం, పర్శరాములు, పెద్ద రాజయ్య, శ్రీనివాస్, రాజేశం, సమ్మయ్య, చంద్రమోగిళి, ఓదెలు,రాజేశం, రామస్వామి, కుమారస్వామి, మొగిళి బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, మండలాధ్యక్షుడు గొడుగు రాజ కొము ర య్య, యూత్ మండలాధ్యక్షుడు నూనెటి కు మార్, పీఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, ఎంపీటీసీ సుంకం నిర్మల మల్లారెడ్డి, గ్రామ అధ్యక్షుడు కూకట్ల నవీన్ యాదవ్, రైతు సమితి గ్రామ కో– ఆర్డినేటర్ జంగ రమణారెడ్డి, ఈర్ల శ్రీనివాస్, మల్యాల రవి, అడ్డగుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌తో భరోసా



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల రూరల్, జూలై 24 : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిట వరంగా మారిందని, ఎన్నో కుటుంబాలకు భరోసానిస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జగిత్యాల బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 58 మందికి ₹16 లక్షల 77 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ, అత్యవసర సమయాల్లో ఎల్‌వోసీలను సైతం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్, సర్పంచ్‌లు బోనగిరి నారాయణ, మహేశ్వర్ రావు, పీఏసీఎస్ చైర్మన్‌లు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, జోగినపెల్లి సందీప్ రావు, ఆర్బీఎస్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, ఎంపిటీసీ భూపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.